# 10. సహజ వనరులు

1. సుస్థిరాభివృద్ధి అంటే ఏమిటి ? వనరుల యాజమాన్యంలో ఏవిధంగా ఉపయోగపడుతుంది.

అభివృద్ధి, సంరక్షణ రెండింటికీ ప్రాధాన్యమిస్తూ, బావి తరాలకు అవసరమయ్యే సహజ వనరులను అందుబాటులో ఉండే విధంగా మన పర్యావరణాన్ని ఉపయోగించుకున్నట్లయితే అది సుస్థిరాభివృద్ధి అవుతుంది.

అభివృద్ధి పేరుతో మనం అడువులను, పరిసారలను ద్వంసం చేస్తూ ముందుకు సాగటం మంచి పరిణామం కాదు.

అభివృద్ధితో పర్యావరణం సంరక్షించబడాలి. మనిషి పర్యావరణంలో ఒక ప్రాణి అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎంత ఎదిగినా ప్రకృతిలో ఒదిగినప్పుడే తమ మనుగడకు క్షేమమని మరచిపోకూడదు.

2. సహజ వనరుల సంరక్షణ - యాజమాన్యం పై వివరంగా వ్రాయండి ?

3. స్థానికంగా ఉన్న వనరులను పునర్వినియోగించుకొనే కొన్ని మార్గాలను సూచించండి ?

4. సహజ వనరులు - చాలా వేగంగా అంతరించి పోతున్నాయి కదా ? దీని వలన జరిగే పరిణామాలను ఊహించండి.

5. ఒక పెట్రోల్ బంకుకు వెళ్ళి నిర్వహుడితో శిలాజ ఇంధనాల వినియోగం గురించి ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని రూపొందించండి ?

6. మన దేశంలో పెట్రోల్ వినియోగాన్ని సూచించే ఏదైనా గ్రాఫ్‌ను సేకరించి పరిశీలించండి.

ఎ) మన అవసరాలకు తగినంత ఉత్పత్తి జరుగుతున్నది ?

బి) ఏ కాలంలో గరిష్ట వినియోగం జరిగింది ?

సి) పది సంవత్సరాల కాలంలో ఉత్పత్తిలో మీరు గమనించిన ప్రధాన మార్పు ఏమిటి ?

డి) పెట్రోలియం ఉత్పత్తిన్ని పొదుపుగా వాడుకోవడానికి మీరు యిచ్చే సూచనలు ఏమటి ?

7. సహజ వనరుల సద్వినియోగం - సద్వినియోగం చేసుకోవాడమే దేశానికి మనం చేసే సేవ అని చెప్పవచ్చు. దీనిని నీవు సమర్థిస్తావు ? ఎందుకు ?

8. పునరుద్ధరింపబడె వనరులు అనగా నేమి ?

9. పునరుద్ధరింపమడని వనరులు అనగా నేమి ?

10. కాంటూరు పట్టి పంటలు అనగా నేమి?

11. ఈ క్రింది పటం దేనిని సూచిస్తుంది.

12. మీ ప్రాంతములోని నీటి సంరక్షణపై చైతన్యము కలిగించడానికి ఏ నినాదము సూచిస్తావు ?

13. శిలాజ ఇంధనాల వినియోగం ఎలా తగ్గించవచ్చు ?

14. పర్యావరణ సంరక్షణకు అవసరమయ్యే 4 ఆర్ సూత్రం వివరిచండి ?

15. అడవి ఒక పునరుద్ధరింపదగిన వనరు, కానీ ప్రతి సంవత్సరం భూమిపై 36 మిలియన్ల ఎకరాల అడవులు నరికి వేయబడుతున్న నేపథ్యంలో అవి పునరుద్ధరింపమడని వనరులుగా మారకుండుటకు నీవు ఎటువంటి సూచనలు చేస్తావు ?

16. సహజ వనరులను సద్వినియోగం దేశ ఆర్థికాభివృద్ధిలో ఎంతో దోహదం చేస్తుందని నీవు ఎలా చెప్పగలవు?

## బిట్స్

1. తక్కువ నీటి సౌకర్యాలు వున్న ప్రాంతాలలో రైతులు అనుసరించదగిన విధానం ( )

ఎ) స్వల్ప కాలిక పంటలు పండించటం
బి) వ్యాపార పంటలు పండించటం
సి) బిందు సేద్యం చేయడం
డి) పంట విరామం ప్రకటించడం

ఎ) ఎ, బి
బి) ఎ, బి, సి
సి) ఎ, డి
డి) అన్ని

2. పరిసరాలలోని హానికర రసాయినాలు పెద్ద మొత్తంలో విడుదల కావడానికి కారణం ( )

ఎ) పరిశ్రమలు
బి) గనులు
సి) క్రిమి సంహారకాలు
డి) ఆధునిక సాంకేతికల

3. నీటి వనరులలో ఉప్పు నీటి శృతం ( )

ఎ) 25 శాతం
బి) 80 శాతం
సి) 97 శాతం
డి) 93 శాతం

4. లక్ష్మి వాడి పారేసిన వాటర్ బాటిళ్లలో మట్టి నింపి మొక్కలు పెంచింది. ఈమె వనరును సంరక్షించిన విధానం ( )

ఎ) తగ్గించడం
బి) తిరిగి వాడటం
సి) పునఃచక్రీయం
డి) రూప వికృతి

5. రాజేష్ పాత ఇనుమును కరిగించి కొత్త పరికరం తయారు చేసుకున్నాడు ఈ ప్రక్రియ ( )

ఎ) తగ్గించడం
బి) తిరిగి వాడటం
సి) పునఃచక్రీయం
డి) విస్తరింపచేయడం

6. Food and Agriculture Organisation ప్రకారం ఈ క్రింది సంవత్సరం నాటికి ప్రజలు నీటికొరతతో సతమతవుతున్నారు ( )

ఎ) 2020 బి) 2025 సి) 2030 డి) 2035

7. ప్రపంచానికి ఊపిరితిత్తులు లాంటివి ( )

ఎ) అడవులు బి) నదులు సి) సముద్రాలు డి) పైవేవికావు

8. బిందు సేద్యం వలన నీటి పొదుపు శాతం ( )

ఎ) 60 శాతం బి) 70 శాతం సి) 80 శాతం డి) 85 శాతం

9. ప్రతి సంవత్సరం నరికివేతకు గురవుతున్న అడవులు శాతంలో ( )

ఎ) 15 వాతం బి) 19 శాతం సి) 21 శాతం డి) 33 శాతం

10. వివేక్ విరామ సమయంలో ఇంటిలోని బల్బ్ ఆర్పివేసినాడు. ఇతడు వనరును సంరక్షించిన విధానం ( )

ఎ) తగ్గించడం
బి) తిరిగివాడటం
సి) పునఃచక్రీయం
డి) వాడకం

11. సీత వ్యర్థపదార్థాలతో అందమైన కళాకృతులు చేసింది. ఈమె వనరును సంరక్షించిన విధానం ( )

ఎ) తగ్గించడం
బి) తిరిగివాడటం
సి) పునఃచక్రీయం
డి) రూపం మార్చడం